ప్రభాత
సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 21 మే 2025 సంపుటి: 01, సంచిక : 18
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## భారీగా తగ్గిన బంగారం ధరలు

ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది.



# సింగరేణి బొగ్గు ధర చాలా ఎక్కువ

- ఇతర బొగ్గు కంపెనీలతో పోల్చితే సింగరేణి బొగ్గు ధర చాలా ఎక్కువగా ఉందన్న సీఎండీ
- ఇలాగే కొనసాగితే వినియోగదారులు తక్కువ ధరకు లభించే బొగ్గు వైపు మొగ్గు చూపుతారని ఆందోళన

**సూర్య హైదరాబాద్**

సింగరేణి ప్రస్తుత బొగ్గు ధర దేశంలో ఇతర బొగ్గు కంపెనీలతో పోల్చితే చాలా ఎక్కువ గా ఉందని సీఎండీ బలరామ్ ఆందోళన వ్యక్తంచేశారు. వినియోగదారులు తక్కువ ధరకు లభించే బొగ్గు వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చాలా ప్రమాదకరం అన్నారు. కనీసం టన్నుకు రూ. వెయ్యి తగ్గించే విధంగా సింగరేణి ఉత్పాదకతను పెంచాలని, ఉత్పత్తి వ్యయం తగ్గించాలని, ఇందుకు యువ అధికారులు కృషి చేయాలని సీఎండీ - మిగతా2లో

# జూన్ 5లోగా విచారణకు రండి

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు



- 5న విచారణకు హాజరుకావాలన్న పీసీ ఘోష్ కమిషన్
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకల ఆరోపణలపై విచారణ జరుపుతున్న కమిషన్
- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు
- 6న హరీశ్, 9న ఈటల రావాలని పిలుపు
- వ్యక్తిగతంగా హాజరు కావాలని సూచన.. వారు కోరితే వర్చువల్‌గా విచారించేందుకూ అవకాశం
- సహజ న్యాయసూత్రాల మేరకు వారి వాదనలు వినాలని నిర్ణయించిన కమిషన్
- తుది నివేదికలో చేర్చే యోచన

**సూర్య హైదరాబాద్**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న విచారణలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు, ఇతరులను కమిషన్ విచారించింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు సైతం నోటీసులు ఇచ్చింది. ముగ్గురికీ వేర్వేరుగా మూడు పేజీలున్న నోటీసులను మెసెంజర్ ద్వారా అలాగే రిజిస్టర్ పోస్టులోనూ పంపింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని సూచించింది. జూన్ 6న హాజరుకావాలని హరీశ్‌రావుకు, 9వ తేదీన రమ్మని ఈటల రాజేందర్‌కు తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు గత ఏడాది - మిగతా2లో

# సన్నాలకు సున్నా




## ఈ యాసంగిలోనూ దొడ్డు రకాల పైనే ఆసక్తి చూపించిన రైతులు

- సన్నాలకు బోనస్ ఉన్నా పెద్దగా పట్టించుకోని రైతులు
- అధిక పెట్టుబడి వ్యయం, ఎక్కువ పంట కాలం దృష్ట్యా వెనుకంజ
- మొత్తం వరి సాగు విస్తీర్ణంలో 65 శాతం దొడ్డు రకాలే
- ఇప్పటివరకు 55.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ఇందులో 37.50 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డురకాలే..
- సన్న ధాన్యం కేవలం 18.47 లక్షల మెట్రిక్ టన్నులే

**సూర్య హైదరాబాద్**

ఈ యాసంగిలోనూ రైతులు వరి సాగు విషయంలో దొడ్డు రకాల వైపే ఎక్కువగా మొగ్గు చూపారు. సన్న రకాలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ప్రకటించినప్పటికీ.. ఎప్పటిలా దొడ్డు రకాల కంటే తక్కువే సాగయ్యాయి. ఈ యాసంగిలో తెలంగాణ వ్యాప్తంగా 63,54,286 ఎకరాల్లో వివిధ పంటలు వేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా పంట విస్తీర్ణం ఏకంగా 79,99,834 (126 శాతం) ఎకరాలకు పెరిగింది. వరి 47,27,000 ఎకరాల్లో సాగవుతుందని అనుకుంటే.. ఏకంగా 59.86 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అయితే ఇందులో 65 శాతానికి పైగా దొడ్డురకాలే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే గతంతో పోల్చుకుంటే సన్నాల సాగు పెరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. వరి సాగు విస్తీర్ణం పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం యాసంగిలో 71,03,283 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ 8,412 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించినా.. చివరకు 8,353 కేంద్రాలను తెరిచింది. వీటి ద్వారా - మిగతా2లో



# మళ్లీ కోవిడ్ కలవరం

- దేశంలో 257 యాక్టివ్ కేసులు
- ముంబైలోనే 53 కేసులు నమోదు
- ఆందోళన అవసరం లేదన్న వైద్యులు



# మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు!

- కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు
- ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం
- రెండు రోజుల ముందే రానున్నాయని మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి తాజాగా అంచనా

# ఆరోగ్యానికి ఉద్యోగుల వాటా ఎంత



- ఒకటా, ఒకటిన్నర శాతమా?
- రెండు రకాల ప్రతిపాదనలు సిద్ధం
- 'ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం'పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- ఇతర రాష్ట్రాల్లోనూ అమలుపై అధ్యయనం
- తమ వాటా ఒక శాతానికి మించి ఇవ్వలేమంటున్న ఉద్యోగ సంఘాలు

**సూర్య హైదరాబాద్**

ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం (న్యూఈహెచ్ఎస)పై ప్రభుత్వం ఇంకా ఒక స్పష్టతకు రాలేకపోతోంది. తాజాగా దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వైద్య ఆరోగ్యశాఖ - మిగతా2లో



# యూరియా గుబులు!

- ఏప్రిల్, మే నెలల్లో రావాల్సిన కోటా 3.30 లక్షల టన్నులు..
- వచ్చింది 1.72 లక్షల టన్నులే
- కేంద్ర మంత్రికి తుమ్మల లేఖ

# ఇద్దరు విఖ్యాత శాస్త్రవేత్తల అస్తమయం

- అణుశాస్త్రవేత్తగా ఖ్యాతికెక్కిన ఎం.ఆర్.శ్రీనివాసన్
- ఖగోళ భౌతిక శాస్త్రవేత్తగా ప్రసిద్ధి గాంచిన జయంత్ విష్ణు నార్లికర్

# జూన్ 5లోగా విచారణకు రండి

-మొదటిపేజీ తరువాయి

మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. బరాజ్‌ల నాణ్యతపై కూడా విచారించాలని సూచించింది. దీనిపై దాదాపుగా విచారణ పూర్తి చేసిన కమిషన్, రెండుమూడు రోజుల్లో నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోందని భావిస్తున్న తరుణంలో.. కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సహజ న్యాయ సూత్రాల మేరకు ఈ ముగ్గురి వాదనలు సైతం వినాలని జస్టిస్ ఘోష్ నిర్ణయించినట్లు సమాచారం. కాళేశ్వరం నిర్మాణం సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లను ప్రశ్నించి మరింత సమాచారం జోడిస్తే సమగ్ర నివేదిక ఇచ్చినట్లు అవుతుందని భావించిన కమిషన్ వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 సెక్షన్ 311ను అనుసరించి నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇదివరకే పలువురు ఇంజనీర్లు, నిర్మాణదారులు, అప్పట్లో నీటిపారుదల శాఖ, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన ఐఏఎస్ అధికారులను విచారించిన సంగతి విదితమే.

**2019లో బరాజ్‌ల నిర్మాణం పూర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడు బరాజ్‌ల నిర్మాణ పనులు 2016లో ప్రారంభించగా 2019 మేలో పూర్తయ్యాయి. అయితే 2023 సెప్టెంబర్‌లో మేడిగడ్డ బరాజ్‌లోని ఒక బ్లాక్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో మొదటి దఫాలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. రెండో దఫాలో కేసీఆర్ సీఎంగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించగా.. హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా కొనసాగారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తదితర అంశాల్లో వీరి నిర్ణయాలు కీలకంగా ఉన్నాయనే ఉద్దేశంతో, వారిని విచారించి వాదనలు రికార్డు చేయాలని కమిషన్ భావిస్తున్నట్టు సమాచారం. నోటీసుల ప్రకారం వారంతా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాల్సి ఉండగా, ఒకవేళ వారు కోరితే వర్చువల్‌గా కూడా విచారణ కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**కేసీఆర్‌తో హరీశ్‌రావు భేటీ**

పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. నోటీసులు, తదుపరి పరిణామాలు, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగగా.. కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరవుతారా? లేదా సమయం కోరతారా అన్న అంశంలో స్పష్టత రాలేదు.

# సింగరేణి బొగ్గు ధర చాలా ఎక్కువ

-మొదటిపేజీ తరువాయి



పిలుపునిచ్చారు. పాత గనులు కొన్ని మూతబడుతున్న నేపథ్యంలో, ఒడిశాలోని నైనీ బ్లాకు, కొత్తగూడెంలో వీకేఓసీ, ఇల్లందులో జేకేఓసీ, బెల్లంపల్లిలో గోలేటి ఓసీల నుంచి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నామని, తద్వారా 20 మిలియన్ టన్నుల అదనపు ఉత్పత్తి సాధించగలమని సీఎండీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది సింగరేణి నిర్దేశించుకున్న 76 మిలియన్ టన్నుల లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో మనుగడ : ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టడానికి సింగరేణి సంస్థ ముమ్మరంగా ప్రయత్నిస్తోందని సీఎండీ బలరామ్ పేర్కొన్నారు. రానున్న కాలంలో సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. పర్యావరణ ఆంక్షలు, బొగ్గు నిల్వల తరుగుదల వల్ల మరో 20 ఏళ్లలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, తద్వారా బొగ్గు ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. ఖనిజాల ఉత్పత్తి : సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తిదారులకు సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తున్నందువల్ల ఈ రంగంలో సింగరేణికి మంచి అవకాశాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. ఇతర ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని, దీనికోసం మూడు ఏజెన్సీలను కూడా నియమించుకున్నట్లు బలరామ్? తెలిపారు. జాయింట్ వెంచర్ : అవసరమైతే ఇతర కంపెనీలతో కలిసి జాయింట్ వెంచర్?గా కూడా ఈ రంగాల్లో ముందుకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే సింగరేణి ఓవర్ బర్డెన్ నుంచి ఇసుక తయారీ యూనిట్లను ఏర్పాటు చేసిందని, అలాగే ఫ్లై యాష్ నుంచి, కార్బన్?డైయాక్సైడ్ నుంచి ఇతర ఉత్పత్తులు సాధించడానికి రంగం సిద్ధమైందన్నారు. దీనికి ముందస్తుగా సింగరేణి ప్రాంతంలో జియో కెమికల్ లేబరేటరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అత్యధికంగా ఉత్పత్తి చేసే సంస్థగా : రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారు 20వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుందని, దీనిలో సింగరేణి కనీసం నాలుగు నుంచి ఐదువేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పూనుకోవాల్సి ఉందని సీఎండీ బలరామ్ అన్నారు. ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2000 మెగావాట్లకు పెంచుతున్నామని, ఒడిశాలో మరో 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. తద్వారా రాష్ట్రంలో అత్యధిక థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా సింగరేణి నిలవనుందని స్పష్టం చేశారు.

# అప్పు..రెండింతలు!

**కుటుంబాల్లో తగ్గిన నగదు నిల్వలు**

**పెరిగిన డిపాజిట్లు, పెట్టుబడులు**

**బ్యాంకులిచ్చిన అప్పులు నాలుగింతలు**

**ఆర్థిక లావాదేవీల్లో పెను మార్పులు**



ఆర్థిక లావాదేవీల విషయంలో భారతీయ కుటుంబాల్లో ఇటీవలి కాలంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. అప్పు తీసుకోవడానికి ఎవరూ వెనుకంజ వేయడం లేదు. దీంతో జీడీపీలో అప్పులు శాతం 2011%–%12తో పోలిస్తే 2023%–%24 నాటికి దాదాపు రెట్టింపునకు చేరింది. అలాగే కుటుంబాలు తమ వద్ద నగదు నిల్వలు అట్టిపెట్టుకోవడం తగ్గించి పెట్టుబడులవైపు దృష్టి సారిస్తున్నారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు 2019%–%20తో పోలిస్తే 2023%–%24 నాటికి దాదాపు నాలుగు రెట్లు దూసుకెళ్లాయని కేంద్ర గణాంకాల శాఖ తాజా నివేదిక చెబుతోంది. కుటుంబ అప్పుల్లో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల వాటా 98.8 శాతానికి ఎగసింది. షేర్లలో పెట్టుబడులు దాదాపు మూడు రెట్లు పెరిగాయి. దేశంలో 2019 నుంచి ఈ అయిదేళ్ల కాలంలో బ్యాంకుల రుణాలు 284 శాతం పెరిగాయి. గృహాల్లో నగదు నిల్వలు 58 శాతానికి పైగా తగ్గాయి. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలలో (ఎన్‌బీఎఫ్‌సీ) డిపాజిట్లు 57 శాతం అధికం అయ్యాయి. దేశంలో మ్యూచువల్ ఫండ్లతో సహా షేర్ మార్కెట్లో పెట్టుబడులు 191 శాతం ఎగశాయి. ఐపీఓల ద్వారా మొత్తం నిధుల సమీకరణ 2024 ఏప్రిల్%–%డిసెంబర్ మధ్య రూ.11.1 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 2023%–%24లో అందుకున్న మొత్తంతో పోలిస్తే 5 శాతం ఎక్కువ.

**డిజిటల్ లావాదేవీల రయ్ రయ్**

దేశంలో ప్రజల ఆర్థిక కార్యకలాపాల్లో మార్పులకు ప్రధాన కారణం డిజిటల్ లావాదేవీల పెరుగుదల. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకారం 2023%–%24లో రిటైల్ చెల్లింపుల్లో డిజిటల్ పేమెంట్స్ వాటా 80 శాతంగా నమోదైంది. మొత్తం డిజిటల్ లావాదేవీల సంఖ్య 13,100 కోట్లకుపైమాటే. కానీ ఈ లావాదేవీల విలువ రికార్డు స్థాయిలో రూ.200 లక్షల కోట్లను దాటింది. వినియోగంలో సౌలభ్యం, విస్తరిస్తున్న నెట్‌వర్క్‌తో కోట్లాది మందికి రియల్%–%టైమ్ చెల్లింపుల వేదికగా యూపీఐ మారింది.

**బంగారంలా దాచుకుని..**

సురక్షిత పొదుపు సాధనంగా బంగారం అవతరించింది. భారతీయ కుటుంబాలు పుత్తడి, బంగారు ఆభరణాలు, వెండి కొనుగోలుకు 2019%–%20లో రూ.43 వేల కోట్లు వెచ్చించాయి. 2023%–%24 నాటికి ఇది 51 శాతం దూసుకెళ్లి రూ.65 వేల కోట్లకు చేరింది. బ్యాంకుల్లో డిపాజిట్లు రూ.8.89 లక్షల కోట్ల నుంచి 57 శాతం అధికమై రూ.13.91 లక్షల కోట్లను తాకాయి. స్థిరాస్తులకు 71 శాతం అధికంగా రూ.38.44 లక్షల కోట్లు ఖర్చు చేశారు. అయితే బ్యాంకుల నుంచి అందుకున్న రుణాలు రూ.4.83 లక్షల కోట్ల నుంచి భారీగా పెరిగి రూ.18.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

## ఆరోగ్యానికి ఉద్యోగుల వాటా ఎంత

-మొదటిపేజీ తరువాయి

ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. కొత్త ఈహెచ్‌ఎసలో ఉద్యోగుల వాటా ఎంత ఉండాలన్న దానిపై వైద్య ఆరోగ్యశాఖ రెండు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మొదటి ప్రతిపాదన కింద ఉద్యోగుల మూలవేతనం నుంచి ఒక శాతం తీసుకుంటారు. ఒక శాతం తీసుకుంటే ప్రతీనెలా సుమారు రూ.29.19 కోట్ల చొప్పున ఏడాదికి రూ.350 కోట్లు జమ అవుతాయి. ఈ మొత్తానికి ప్రభుత్వం మరో రూ.250 కోట్లు జమ చేస్తే... మొత్తంగా రూ.600 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రెండో ప్రతిపాదన కింద ఉద్యోగుల మూల వేతనం నుంచి 1.5 శాతం తీసుకుంటే నెలకు రూ.43.79 కోట్ల చొప్పున ఏడాదికి రూ.525 కోట్లు జమవుతాయని లెక్కగట్టారు. ఈ మొత్తానికి సర్కారు రూ.75 కోట్లు జమచేస్తే రూ.600 కోట్లు అవుతాయని పేర్కొన్నారు. కాగా, 2021–22 నుంచి 2024–25 మధ్య కాలంలో మెడికల్ రీయింబర్స్‌మెంట్, నగదురహిత వైద్యం కింద ప్రభుత్వం రూ.2298 కోట్లు ఖర్చుపెట్టింది. అంటే ఏడాదికి సగటున మెడికల్ రీయింబర్స్‌మెంట్ కింద రూ.409 కోట్లు, నగదు రహిత వైద్యం కింద రూ.166 కోట్ల చొప్పున మొత్తం రూ.575 కోట్లు వెచ్చించినట్లు వైద్యఆరోగ్యశాఖ గణాంకాలు చెబుతున్నాయి. దాన్ని ప్రాతిపదికగా తీసుకుని కొత్త ఈహెచ్‌ఎస్ కింద ఏడాదికి రూ.600 కోట్లు ఖర్చుపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగ్గట్లుగా నిధుల సమీకరణ ఎలా చేయాలన్న దానిపై కసరత్తు చేస్తోంది.

**దాదాపు 6లక్షల ఉద్యోగులు, పింఛలినుదార్లు**

ప్రభుత్వ గణాంకాల మేరకు ఉద్యోగులు 2,67,874 మంది, పెన్షనర్లు 2,56,556మంది, పోలీసులు 70,018 మంది కలిపి మొత్తం 5,94,448మంది ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు మరో 14,18,768 మంది ఉన్నారు. కొత్త ఈహెచ్‌ఎసపై ప్రభుత్వం వైద్యశాఖ నుంచే వివరాలు సేకరించింది. ఇంకా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదు. గతంలో ఉద్యోగ సంఘాలు తమ వాటా కింద 1 శాతం ఇస్తామని సర్కారుకు లేఖలు రాశాయి. కాగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్‌లలో ఈహెచ్‌ఎస అమలు విధానాన్ని ప్రభుత్వం అధ్యయనం చేసింది. ఏపీలో 2016లో ఉద్యోగుల వాటా మొదలైంది. 4వ తరగతి ఉద్యోగుల నుంచి ప్రతీనెలా రూ.225, గెజిటెడ్‌ల నుంచి రూ.300 కాంట్రిబ్యూషన్ తీసుకుంటున్నారు. వైద్య సేవలపై పరిమితి లేదు. ప్రస్తుతం తెలంగాణలో నగదురహిత వైద్యం కింద ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుండగా, ఉద్యోగుల నుంచి కాంట్రిబ్యూషన్ తీసుకోవడం లేదు.

**ఒక శాతం మించి ఇవ్వలేం**

**ఏలూరి శ్రీనివాసరావు, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు**

ఉద్యోగుల మూల వేతనం నుంచి ఆరోగ్య పథకానికి ఎంత చెల్లిస్తారో, అంత మొత్తాన్ని సర్కారు తమ వంతు వాటా కింద చెల్లించాలి. మూల వేతనం నుంచి ఒక శాతం మాత్రమే చెల్లించేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు అపరిమిత, నగదురహిత వైద్య సేవలందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఐకేపీ, ఆశా, అంగన్వాడీ టీచర్లు, సెర్ప్‌తో పాటు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరో 3 లక్షల మంది సైతం వాటా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారినీ కలుపుకొని పోవాలి. కొత్త ఈహెచ్‌ఎస్ విధివిధానాలపై ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం.

## సన్నాలకు సున్నా



-మొదటిపేజీ తరువాయి

ఈ నెల 20వ తేదీ నాటికి 55.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది. ఇందులో 37.50 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలు కాగా, సన్న రకం కేవలం 18.47 లక్షల మెట్రిక్ టన్నులే కావడం గమనార్హం.సన్నాలకు ఎన్ని సమస్యలో..

సన్న రకం వడ్ల సాగుకు పెట్టుబడి ఎక్కువ అవుతుంది. నీటి వసతి ఎక్కువగా ఉండాలి. చీడపీడల బెడద అధికం. పంట కాలం సైతం నెల రోజులు ఎక్కువగా ఉంటుంది. అకాల వర్షాలతో నష్టపోయే అవకాశం ఉంటుంది. పైగా యాసంగిలో వాతావరణం దృష్ట్యా దిగుబడి తక్కువగా వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న సన్న రకాల విత్తనాలను చూస్తే.. తెలంగాణ సోనా ఎకరాకు 20 నుంచి 23 క్వింటాళ్లు, బీపీటీ 20 క్వింటాళ్ల వరకు, జై శ్రీరాం 18 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అదే దొడ్డు రకం వరి అయితే 5 నుంచి 8 క్వింటాళ్ల వరకు ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే దొడ్డు సాగువైపు మొగ్గు చూపామని వివరిస్తున్నారు.

## యూరియా గుబులు!

హైదరాబాద్



వానాకాలం సీజన్‌కు కేంద్ర ప్రభుత్వ ఎరువుల సరఫరా తీరుపై వ్యవసాయశాఖలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఏప్రిల్, మే నెలలకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిర్ణీత కోటాలో 1.58 లక్షల టన్నుల మేరకు లోటు ఉండడంతో... సీజన్ ఆరంభంలో పంపిణీపై ఆ శాఖ మల్లగుల్లాలు పడుతోంది. వానాకాలం సీజన్‌కు రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరిస్తూ లేఖ రాసింది. దీనికి అనుగుణంగా ఏప్రిల్‌లో 1.70 లక్షల టన్నులు రావాల్సి ఉండగా... 1.20 లక్షల టన్నులు మాత్రమే పంపింది. ఆ నెల లోటును భర్తీ చేయాలని కోరినా... పంపలేమని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ స్పష్టం చేసింది. మే నెలలో 1.60 లక్షల టన్నులు సరఫరా చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 52 వేల టన్నుల యూరియా మాత్రమే రాష్ట్రానికి చేరింది. ఈ నెలలో మిగిలిన కోటా వస్తుందా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో వానాకాలం సీజన్ ఆరంభంలో యూరియా అధిక వినియోగం అవుతుంది. కేంద్రం పూర్తి కోటా ఇవ్వని పక్షంలో కొరత తలెత్తుతుందని వ్యవసాయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశాన్ని ఉన్నతాధికారులు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా... మంగళవారం ఆయన కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు.

**కేంద్రం పూర్తిస్థాయిలో ఇవ్వాలి**

“రైతుల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని కేంద్ర మంత్రిని కోరా. ఏప్రిల్, మే నెలల కోటా కింద మొత్తం 3.30 లక్షల టన్నులకు గాను ఇప్పటివరకు 1.72 లక్షల టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. గత సంవత్సరం మాదిరే ఈసారి కూడా వానాకాలం సీజన్ ఆరంభం నాటికి 4 లక్షల నుంచి 5 లక్షల టన్నుల మేరకు యూరియాను ముందస్తుగా నిల్వచేసి, సీజన్‌లో డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కేంద్రం పూర్తిస్థాయి కోటా ఇస్తేనే రైతులకు అందజేయడం సాధ్యమవుతుంది. లేకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి” అని తుమ్మల తెలిపారు.

